నేడు చిత్తూరుకు ఉప ముఖ్యమంత్రి పవన్

- డీడీఓ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం చిత్తూరుకు రానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి కార్యాలయాల (డీడీఓ) ను డిప్యూటీ సీఎం చిత్తూరు నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇందుకోసం జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గాన 11 గంటలకు చిత్తూరులోని నూతన ఏర్పాటు చేసిన డీడీ కార్యానికి చేరుకుంటారు. అక్కడినుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్‌గా ఈ కార్యాలయాలను ప్రారంభిస్తారు. పంచాయతీరాజ్ సంస్కరణలో భాగంగా ఈ కార్యాలయం ఏర్పాటుకు పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు ఇచ్చింది. డివిజన్ స్థాయిలోనే ఈ కార్యాలయాలు మినీ కలెక్టరేట్లుగా ప్రజలకు సేవలు అందించనున్నాయి. పంచాయతీరాజ్

2 లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 4 డిసెంబరు 2025 8 పేజీలు

ఫాసిస్టు రాజ్యాంగాన్ని నిర్మించే కుట్ర

- ఫాసిస్టు ప్రభుత్వాలను తరిమికొట్టాలి
- కమ్యూనిస్టు పార్టీల బలహీనం పై అంతరంగిక సమగ్ర సమీక్ష
- పూర్వ వైభవం కోసం సైద్ధాంతిక పోరు
- సదస్సులో పి.ప్రసాద్, డి.పాపారావు

రాజ్యాంగాన్ని నెట్టి ఆశిస్తూ రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని దీనిని మూకుమ్మడిగా ఎదుర్కోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఫాసిస్టు ప్రభుత్వాలను తరిమికొట్టేందుకు కమ్యూనిస్టు పార్టీలు ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీల బలహీనంపై అంతరంగిక సమీక్ష అవసరమని అభిప్రాయపడ్డారు. పూర్వ వైభవం కోసం అలుపెరుగని పోరు సాగించాలని పిలుపునిచ్చారు. తొలితరం కమ్యూనిస్టు కామ్రేడ్ గంధమనేని శివయ్య 47వ వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సందర్భంగా బుధవారం ఉదయం తిరుపతి గంధమనేని శివయ్య మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో భారతదేశంలో వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం , సామాజిక రాజకీయ సాంస్కృతిక రంగాలపై దాని ప్రభావం అనే అంశంపై రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రామానాయుడు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.

వార్త మెయిన్ పేజీలో

తిరుపతి జూ లో ఏనుగు మృతి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర (ఎస్.వి.) జంతు ప్రదర్శనశాలలో (జూ పార్క్) చికిత్స పొందుతున్న తీవ్రంగా గాయపడిన వయోజన మఖ్నా ఏనుగు మరణించింది. సుమారు 25 సంవత్సరాల వయస్సు గల ఈ ఏనుగు ఆదివారం ఉదయం చిత్తూరు పశ్చిమ రేంజ్, పారదరామి రిజర్వ్ ఫారెస్ట్‌లోని గుడ్డివాని చెరువులో కదల్లేక, తీవ్రంగా గాయపడిన స్థితిలో పడి ఉంది. అటవీ శాఖ మరియు ఎస్.వి. జంతు ప్రదర్శనశాల సిబ్బంది మెరుగైన వైద్యం కోసం ఎస్.వి. జంతు ప్రదర్శనశాలకు తరలించారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ బుధవారం తెల్లవారుజామున మరణించింది. జూ ప్రాంగణంలోనే

2 లో

దివ్యాంగులను ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

- జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ

చిత్తూరులో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు: దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించి వారి మనోధైర్యం పెంపొందించేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ తెలిపారు. బుధవారం చిత్తూరులోని బీసీ భవన్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల దినోత్సవం ఒక వేడుక మాత్రమే కాకుండా వారి హక్కుల పై అవగాహన పెంపొందించే ఒక ముఖ్యమైన సందర్భమని తెలిపారు. దివ్యాంగులను ప్రత్యేక వ్యక్తులుగా కాకుండా తమలాంటి మనుషులుగానే చూడడం నేర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్న సహాయం కూడా వారి లోపెద్ద మార్పు తీసుకు రాగలదని చెప్పారు. దివ్యాంగుల

2 లో

చిత్తూరుకు ఉప ముఖ్యమంత్రి పవన్

(మొదటి పేజీ తరువాయి) గ్రామీణ అభివృద్ధి శాఖకు అనుబంధంగా ఉన్న పలు కార్యాలయాలు డివిజన్ స్థాయిలో ఒకే చోట ఉండేలా చర్యలు చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేక అధికారులను సైతం నియమించారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఈ కార్యాలయాలను చిత్తూరు నుంచి ప్రారంభించనున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చిత్తూరు పర్యటన నేపథ్యంలో కమీషనర్ కృష్ణ తేజ తో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ లుఏర్పాట్లు పర్యవేక్షించారు.

తిరుపతి జూ లో ఏనుగు మృతి

(మొదటి పేజీ తరువాయి) ఎస్.వి. వెటర్నరీ యూనివర్సిటీ, పాథాలజీ విభాగం (ప్రొఫెసర్ మరియు హెడ్ నేతృత్వంలోని నిపుణుల బృందం విస్రాయణ పరీక్ష (పోస్ట్ మార్టమ్) నిర్వహించింది. పోస్ట్-మార్టమ్ నివేదిక ప్రకారం, ఏనుగు తన గుంపులో జరిగిన పోరాటం (ఇన్‌ఫైటింగ్) కారణంగా గాయపడింది. ఈ గాయం వల్ల అది నీటి గుంటలో పడిపోయి ఉండవచ్చు. ఎక్కువసేపు నీటిలో ఉండటం వలన అది పైకి పాకే అంటువ్యాధి (అసెండింగ్ ఇన్ఫెక్షన్) కి దారితీసింది, దీనికి తోడు తుంటి (హిప్) యొక్క కాడో-వెంట్రల్ డిస్‌లొకేషన్ ఉంది. మూత్రాశయంలో చీము ఏర్పడటం వల్ల ప్రాణాంతక సెప్టిసీమియా (రక్తం విషపూరితం కావడం) ఏర్పడి, మరణానికి కారణమైందిగా నిర్ధారించారు. నియమిత ప్రోటోకాల్ ప్రకారం, జూ క్యురేటర్, అసిస్టెంట్ క్యురేటర్, పశువైద్యులు, జూ సిబ్బంది, డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్, చిత్తూరు, మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, చిత్తూరు సమక్షంలో ఎస్.వి. జంతు ప్రదర్శనశాల ప్రాంగణంలోనే కళేబరాన్ని ఖననం చేశారు.

దివ్యాంగులను ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

(మొదటి పేజీ తరువాయి) హక్కులు వారికి అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు గురించి వివరించి వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు అందించే పలు సంక్షేమ కార్యక్రమాలను సద్వినియం చేసుకోవాలని తెలిపారు. దివ్యాంగుల పట్ల చిన్న చూపు చూడం సమాజానికి మంచిది కాదన్నారు. దివ్యాంగులపై ఎవరైనా వేధింపులకు గురి చేసిన వాళ్ళ హక్కులు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల దివ్యాంగులకు నిర్వహిం చిన పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పటేల్, నగర మేయర్ అముద, చుడా చైర్పర్సన్ కటారి హేమలత, పలువురు అధికార అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.

రైతు సంఘాల ఏర్పాటుకు కృషి చేయండి

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని రైతులు రైతు సంఘాలుగా ఏర్పడి తే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అన్ని రకాల లబ్ధి పొందేందుకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మం డల అభివృద్ధి అధికారి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలు దగ్గర నుండి అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఏపీఎం, వెలుగు సీసీలు, ఏఈఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు, సంఘ మిత్రలు పరస్పర సహకారంతో రైతు సంఘాల ఏర్పాటు కు కృషి చేయాలని సూచించారు అదేవిధంగా పంచాయతీల లోని ప్రతి గ్రామంలోనూ ఒక వారంలోపు రైతు సంఘాలు ఏర్పాటు చేయాలని రైతుల ఆర్థికంగా ఎదగాలంటే ప్రభుత్వం తోడ్పా టు అందించి రైతులకు సంక్షేమ పథకాలు వాటి ప్రయోజనాలు రైతులకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ సీతాపతి, సింగిల్ విండో చైర్మన్ మహ్మద్ రఫీ, ఆదిల్ బాషా, చాంద్ బాషా, ఐ టిడిపి మండల అధ్యక్షుడు సురేష్, మంజునాథ్, మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ వార్డులో రోడ్డు సమస్య పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలి

రోడ్డెక్కిన మహిళలు.. సంఘీభావ ప్రకటించిన సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా

విశాలాంధ్ర నగరి : నగరి సిఐ మున్సిపల్ కమిషన్ అధికారులతో మాట్లాడి రోడ్డు సమస్యను పరిష్కరించారు. గతంలో మున్సిపాలిటీ ప్రారంభించి నప్పుడు ఇందిరమ్మకాలనీ ఏర్పాటు చేయడం జరిగింది సుమారు 450 మందికి ఇంటి పట్టాలి ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ అక్కడ 300 కుటుం బాలు నివసించడం జరుగుతోంది కానీ ఆ కాలనీకి సంబంధించి మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు మారుతున్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.అనేక సందర్భాల్లో అధికా రులకు సమస్య పరిష్కరించమని కోరుకున్న అధికారులు సమస్య పరిష్కరించలేదు రోడ్డు సమస్య తీవ్రమైన సమస్యగా ఈరోజు ఇందిరమ్మ వారిలో ఉంది ఈ రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఈ వర్షాలకు పూర్తిగా బురదమయమైన రోడ్డుని బాగు చేయాలని మహిళలు అందరూ ఈరోజు రోడ్డుపైన కూర్చొని నిరసన తెలియపరిచారు.ఈ సందర్భంగా వీరికి అండగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా పాల్గొని మాట్లాడుతూ ఇంది రమ్మ వాడలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని రోడ్డు సమస్యలు లైట్లు సమ స్యలు పరిష్కరించాలని అనేక సందర్భాల్లో అధికారులు దృష్టికి రాజకీయ నాయకులు తీసుకు వెళ్లిన కనీసం స్పందించడం లేదు ఓట్లేసి గెలిపించిన వార్డు కౌన్సిలర్ కూడా వారి సమస్యలు పరిష్కరించ డంలో ముందుకు రావడం లేదు అనేక సందర్భాల్లో వారు ఇబ్బంది పడుతూ వేరే గత్యంతరం లేని పరిస్థి తుల్లో ఈ రోజు పైకి రావడానికి ప్రధాన కారణం అధికారులే కాబట్టి ఇప్పటికైనా రోడ్డు సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అధికారులు పోలీసు అధికారులు ప్రధానంగా నగిరి సిఐ ఆందోళనకారుల యొక్క సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వారి బాధలను చూసిన వెంటనే రోడ్డు పరిష్కారానికి అప్పటికప్పుడే నిర్ణయం తీసుకోవడం జరిగింది అందువలన ఆందోళనకా రులతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వ డంతో ఆందోళన విరమించుకోవడం చేసింది. ఈ కార్యక్ర మంలో సిపిఐ పార్టీ నాయకులు సిరాజుద్దీన్ ఇంది రమ్మ వార్డు నాయకులు వేలు నాగరాజు ఆర్ముగం బాబు హేమలత బుజ్జి కళ నిర్మల గజలక్ష్మి సుమతి రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో కామ్రేడ్ గంధంనేని శివయ్య 47వ వర్ధంతి

విశాలాంధ్ర - పుత్తూరు: కమ్యూనిస్టు తొలితరం నాయకులు కామ్రేడ్ గంధంనేని శివయ్య 47వ వర్ధంతిని పుత్తూరు సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పుత్తూరు మండల కార్యదర్శి డి.మహేష్ మాట్లాడుతూ తొలితరం కమ్యూనిస్టు నాయకుల్లో గంగని శివయ్య ఒకరిని, పుత్తూరు నియోజకవర్గానికి 1968-1973 సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేగా గెలిచి పుత్తూరు ప్రాంతానికి ప్రాతినిత్యం వహించారని ఒక భూస్వామి కుటుంబంలో పుట్టి పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేశారని అన్నారు. గాజులమండ్యం ఎస్టేట్ రావడానికి కూడా కృషి చేశారని అన్నారు. అనంతరం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేసి ఉమ్మడి జిల్లాలో పేదల పక్షాన నిలబడి అనేక ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్రబాబు, గోపి, సర్వనా, చంద్రశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు విద్యార్థుల ఆరోగ్యంపై సూచనలు

- పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చంద్ర మహేష్

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌ను స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చంద్ర మహేష్ సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ప్రతిరోజూ శుభ్రత పాటించడం ద్వారా అంటువ్యాధులను దూరం చేసుకోవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే హాస్టల్ పరిసరాలను శుభ్రముగా ఉంచడంతో పాటు, తాగునీరు, భోజనం, నిద్ర గదుల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. ఆరోగ్య సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల సూర్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్ విజయ, యం.ఎల్.హెచ్.పి ఉమామహేశ్వరి, ఆశ కార్యకర్త సుజనా పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ గిరిజన విద్యా ర్థుల విద్య అభ్యాసాన్ని ప్రోత్స హించే లక్ష్యంతో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సేవా కార్యక్రమం కింద, మండలం లోని నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనుబం ధంగా ఉన్న యానాది కాలనీకి చెందిన ఇద్దరు విద్యార్థులకు సైకిళ్లను మంగళ వారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిప్రియ చేతులమీదుగా అందజే శారు. ఈ సందర్భ ంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాలకు దాదాపు 3 కిలోమీటర్ల దూరం నుంచి కాలినడకతో పాఠశాలకు వస్తున్న విద్యార్థులు ప్రతి దినం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల కష్టాలను గుర్తించి డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల (దాత)దృష్టికి తీసుకెళ్లగా వారు వెనువెంటనే స్పందించి పిల్లలకి ఉపయుక్తమైన సైకిళ్ళు అందించారు .రీచ్ గ్లోబల్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ప్రేరణాత్మకమని అభిప్రాయ పడ్డారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విజన్‌తో ఆలోచించండి - విజ్ఞాన వంతులు కండి

విశాలాంధ్ర-నారాయణవనం: మహిళా భాగస్వామ్యంతో అభివృద్ధి చెందుతున్న సిబిఓలు విజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందేందుకు చైతన్య వంతులు కావాలని ఏపిఎ టి.ధనంజయ రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లాలో 2,3వ దశ ఆదర్శ మండలాల ఉద్యోగులకు, సి బి ఓ నాయకులకు శిక్షణ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపిఎం మాట్లాడుతూ సంఘాలద్వారా ఏర్పడిన ప్రజాభాగస్వామ్య సంస్థలు (సిబిఓ) బలోపేతానికి దూర దృష్టితో ఆలోచించి ప్రణాళికలు తయారు చేయడం ముఖ్యమని వివరించారు. నా అభివృద్ధి, నా సంఘం అభివృద్ధి, నా గ్రామం అభివృద్ధి, నారాష్ట్ర, దేశాభివృద్ధి కి కృషి చేసే విధంగా దూరదృష్టి (విజన్) తో కలలు కని సాకారం చేసుకోవాలని సూచించారు. ప్రజాభాగస్వామ్య సంస్థలు పురోగతితో మహిళా అభివృద్ధి, సమాజాభివృద్ధి సాధ్యమని అందుకు ప్రతి ఒక్కరు పునరంకితులు కావాలని కోరారు. అన్ని రకాల కార్యక్రమాలలో ఖర్చును తగ్గించి ఆదాయాలను పెంచే మార్గాలను ప్రతి ఒక్కరు అవలంబించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు, ఏపిఎంలు, సిసిలు, అకౌంటెంట్లు, గ్రామసంఘాల అధ్యక్షులు, వివోఏలు పాల్గొన్నారు. ఆపదలో మహిళలకు అండ181. ఉచిత మహిళా హెల్ప్ లైన్ నెంబర్. స్త్రీల పై జరిగే హింస పై వ్యతిరేకంగా, మాదక ద్రవ్యాల నిర్మూలనకు మండలం లోని మహిళల ద్వారా మహిళలకు అందుబాటులో వనరులు, భూమి హక్కుల అవగాహన కార్యక్రమాలు జరిగినవి.సమాజంలో మహిళా హింస, జండర్ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా జండర్ జాతీయ ప్రచారం ద్వారా ఆపదలో ఉన్న మహిళలను ఆదు కోనేందుకు టోల్ ఫ్రీ నంబర్ 181 కు కాల్ చేసి వారి హక్కులు కాపాడు కొనే విధంగా సిబిఓల ద్వారా తెలపడం జరుగుతున్నదని ఈ సందర్భంగా తెలిపారు.సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయము తో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఎంఎస్ నందు ఏర్పాటు చేయడ మైనదన్నారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా సరే జెండర్ రిసోర్స్ సెంటర్ని ఆశ్రయించవచ్చన్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. జెండర్ రిసోర్స్ సెంటర్ నందు మహిళలకు ప్రతి గురువారం ఫిర్యాదులు స్వీకరించి ఉచితంగా కౌన్సిలింగ్, న్యాయసహాయం, పోలీసు సహాయము, వైద్య సహాయము, షెల్టర్ కూడా ఇవ్వబడుతుందన్నారు. మాదక ద్రవ్యాల రహిత తిరుపతి జిల్లాగా మార్చుటకు ప్రతిజ్ఞ చేసి, మానవహారం చేయడమైనది.

దూరవిద్య పిజి ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పరిధిలో దూరవిద్య ద్వారా ఎం.ఏ. పొలిటికల్ సైన్స్, ఎం.ఏ. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల ఫలితాలను విశ్వవిద్యాలయం అధికారులు బుధవారం విడుదల చేశారు. అలాగే పి.జి. రెగ్యులర్ మూడవ సెమిస్టర్ విద్యార్థులకు ఫీజు చెల్లింపు తేదీలను కూడా ప్రకటించారు. డిసెంబర్ 4 తేదీ నుంచి 12 వ తేదీ లోపు ఫీజు చెల్లించి ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని డీన్ , ఆచార్య సురేంద్రబాబు, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ రాజమాణిక్యం తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో గాలి చలపతినాయుడు భేటీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాలి చలపతినాయుడుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకాళహస్తి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా టీడీపీని సంస్థాగతంగా బలోపేతం చేయాలన్నారు. ఇందుకు గాలి చలపతినాయుడు అంగీకరించారు. కాగా గాలి చలపతినాయుడు సోమవారం కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు.

ఎంపీ సుధా రామకృష్ణన్ ఘనస్వాగతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వెంకటగిరి పర్యటనకు విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు, పార్లమెంటు సభ్యులు సుధారామకృష్ణన్ కు బుధవారం రేణిగుంట విమానాశ్రయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆమెను దుశ్శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఆధ్వర్యంలో బంగారుపాళ్యం మండలం, ఇందిరమ్మ కాలనీలో నిరసన వ్యక్తం చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం ప్రజా కంటక విధానాలను అవలంబిస్తోందని, పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని దూరం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' ఉద్యమంలో భాగంగా, ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంతకాలను చేసి మద్దతు తెలిపారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకునేవరకూ పోరాటం ఆపేది లేదని నాయకులు స్పష్టం చేశారు.

అర్హత గల నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరుచేయాలి

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు నగరంలోని హౌసింగ్ కాలనీ, లెనిన్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న అర్హత గల ఎస్సీ,ఎస్టీ,బీసీ, ముస్లిం, క్రిస్టియన్ నిరుపేదల ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ 47 డివిజన్ సచివాలయ అధికారు లకుసిపిఐ నాయకులు కె. మణి, వి. సి. గోపీనాథ్, కె. రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ సిపిఐ ఆధ్వర్యంలో గతంలో తేనె బండ చెర్లోపల్లి సమీపంలో భూ పోరాటం చేసి పునాదులు వేసి నష్టపోయిన నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి పట్టాలకు సర్వే చేసి స్థలాలు కేటాయించాలని , తలదాచుకోవడానికి గూడు లేక రోజువారి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ బాడుగలు చెల్లించలేక కుటుంబాన్ని పోషించలేక పిల్లలను చదివించుకోలేక ఇబ్బందులకు గురి అవుతున్న అర్హత గల ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం క్రిస్టియన్ మైనార్టీ ల ప్రతి ఒక్కరికి రాజకీయ పార్టీలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా ఇండ్ల స్థలాలు ప్రభుత్వం మంజూరు చేసి పక్క గృహ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మణి, గోపీనాథ్, రమాదేవి, లతారెడ్డి, కాలనీ నాయకులు దీప, అనిత,దేవి,సునీత, చిన్ని,పరిమళ,చాంద్ భాషా, తిరువేం గడం, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత సమస్యలు పరిష్కరించుకుందాం

టీడీపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేద్దాం: తుడా చైర్మన్ డాలర్స్ దివాకరరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పార్టీ శ్రేణుల మధ్య ఉన్న అంతర్గత సమస్యలు పరిష్కరించుకుని... క్షేత్రస్థాయిలో టీడీపీని బలోపేతం చేద్దామని తుడా చైర్మన్, శ్రీకాళహస్తి నియోజకవర్గం బూతుల పరిశీలకులు డాలర్ప్ దివాకర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డితో కలసి బుధవారం ఆయన పలు పంచాయతీల్లో పర్యటించారు. గత ఎన్నికల్లో టీడీపీ బలహీనంగా ఉన్న పంచాయితీలపై ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. స్థానిక సీనియరు నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడి టీడీపీ ఓటు శాతాన్ని తగ్గడానికి గల కారణాలను లోతుగా పరిశీలించారు. గ్రామాల్లో పార్టీ బలం, బూత్ స్థాయి లోపాలు, గ్రౌండ్ లెవెల్ లో నాయకుల అభిప్రాయాలను, విభేదాల వంటి అంశాలను వ్యక్తిగతంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... శ్రీ కాళహస్తి నియోజకవర్గ పరిశీలకుడిగా ప్రతి పంచాయితీలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి అంతర్గత వివాదాల పరిష్కారం దిశగా ముందుకు వెళతామన్నారు. పంచాయ తీలో నాయకులు,కార్యకర్తలతో విడివిడిగా మాట్లాడి సమగ్ర అధ్యయనం చేసి రిపోర్ట్ ను పార్టీ అధిష్టానానికి సమర్పిస్తామన్నారు. పంచాయతీల్లో చేపట్టవలసిన అధివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పన వంటి అంశాలపై కార్యకర్తలతో చర్చించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం కృషి చేయాలని... ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని దిశా నిర్దేశం చేశారు. స్థానిక ఎమ్మెల్యే గా బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్ గా తాను ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటున్నామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు,పంచాయతీలో చేపట్టవలసిన పనులను తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకో వాలనన్నారు. ఈ నివేదికను త్వరలోనే పార్టీ అధిష్టానానికి సమర్పిస్తా మని... వ్యూహాత్మక చర్యలు, సూచనలను పార్టీ అధిష్టానానికి అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి: సిడిపిఓ

విశాలాంధ్ర-దక్కిలి : గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని స్త్రీ సంక్షేమ శాఖ సిడిపిఓ శంషాద్ బేగం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నాగవోలు గ్రామంలో ఉన్న అంగన వాడి కేంద్రంను పరిశీ లించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5వ నెల నుంచి గర్భవతులు ప్రతి నెల వైద్య సలహాలు తీసుకో వాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ఇస్తున్న టీకాలు వేయిం చుకోవాలని కోరారు .అంగన్వాడి కేంద్రం ద్వారా అందజేస్తున్న పౌష్టికా హారం తప్పనిసరిగా తీసుకోవా లని తెలియజేశారు. గర్భవతులుగా ఉన్న సమయంలో పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం వంతమైన బిడ్డ పుట్టతారని చెప్పారు. అనంతరం పలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో గర్భవతులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం

విశాలాంధ్ర-కల్లూరు: మండలంలోని పులిచెర్ల ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభావంతులు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, సర్పంచ్ రానెమ్మ మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని, ప్రభుత్వం వీరికి అందించే అలవెన్సులు మరియు పెన్షన్ అలాగే ఉచిత ఉపకరణాలను ఉపయోగించి తల్లిదండ్రులు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అంతేకాక 21వైకల్యాలను గురించి క్లుప్తంగా వివరిస్తూ త్వరలో ఫిజియోథెరపిస్ట్ నియామకం గురించి తెలుపుతూ అవసరమైన పిల్లలందరూ ఫిజియోథెరపిస్టును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి, శివలింగ, పాఠశాల సిబ్బంది మండల సిఆర్పిలు, ఎమ్మార్సీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బంగారుపాలెంలో చిరుజల్లులు

విశాలాంధ్ర - బంగారుపాలెం: బంగారుపాలెం మండలంలో బుధవారం ఉదయం నుండి వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఆకాశం అంతా మేఘావృతమై ఉండటంతో పాటు, చుట్టూ చిరుగా లులు వీచాయి.వాతావరణంలో వచ్చిన ఈ మార్పు కారణంగా మండలమంతా చిరుజల్లులు పడుతూ వాతావరణం చల్లగా మారింది. ముఖ్యంగా, ఉదయం వేళల్లో అధికంగా మంచుతో కప్పబ డిన వాతావరణం నెలకొంది. దీని వల్ల సాధారణ జనజీవనంపై చలి ప్రభావం పడింది. వాహనదారులు ఉదయం వేళల్లో మంచు కారణంగా కొద్దిగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలో పెరిగిన ఈ చలి తీవ్రత దృష్ట్యా, ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకో వాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

కాణిపాకం దేవస్థానం చైర్మన్ ప్రమాణ స్వీకారానికి

బంగారుపాలెం టిడిపి నేతలకు మణినాయుడు ఆహ్వానం

విశాలాంధ్ర - బంగారుపాలెం: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన కాణిపాకం దేవస్థానం చైర్మెన్ గా నియమితులైన మణి నాయుడు తమ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులను బుధవారం అధికారికంగా ఆహ్వానించారు.మని నాయుడు బుధవారంనాడు మండలంలోని టీడీపీ కార్యాలయానికి విచ్చేసి, డిసెంబర్ 7వ తేదీ ఉదయం 7 గంటలకు జరగనున్న తన ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని మండల నాయకులను కోరారు. ఈ సందర్భంగా మండల టీడీపీ నేతలు మణి నాయుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

హిందీ పండిట్ పోస్టు ఖాళీ: ఎంఈఓ

విశాలాంధ్ర - దక్కిలి : మండలంలోని తీర్థం పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్ ఖాళీగా ఉంది.హిందీ పండిట్ కి అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి కిలారి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ విద్య సంచాలకుల ఆదేశాల ప్రకారం ఐదు నెలలకు విద్యా వాలంటరీ నీ ముఖం చేసుకునేందుకు ప్రభుత్వం నుంచి ఆదే శాలు వచ్చే అన్నారు హిందీ పండిట్ కోర్స్ పూర్తి చేసి పెట్టు ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు.డిసెంబర్ 7వ తేదీ నుండి 2026 మే 7వ తేదీ వరకు హిందీ బోధించాల్సి ఉంటుందన్నారు వారికి నెలకి 12,500 గౌరు వేతనం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

పొంగి పొర్లుతున్న కలుజులు.. స్తంభించిన జన జీవనం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో గత ఆరు రోజుల నుంచి కురుస్తున్న ఎడతెరపి లేని దిత్వా తుఫాన్ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. బుధవారం ఎటుచూసినా వరద నీళ్లే కనిపిస్తున్నాయి. పలు చెరువు కలుజులు పొంగి పొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో కురిసిన మొంథా తుఫాన్ కారణంగా పొలాల్లో నిండిన నీరు బయటకు వెళ్లకముందే మళ్లీ వర్షాలు పడుతుండడంతో నారుమళ్లు నీటమునిగాయి. గిరిజన కాలనీల్లో వర్షపునీరు నిలిచిపోయింది. పలుచోట్ల కాలనీల్లో రహదారులు జలమయ మయ్యాయి. మురుగుకాలువలు నిండిపోయి, నీరు రోడ్లపైకి రావడంతో వాహన చోదకులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఆగకుండా కురుస్తున్న వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.

గంగమ్మ తల్లిని దర్శించుకున్న హేమాంబరధరరావు

విశాలాంధ్ర-చంద్రగిరి: ఆనవాయితీగా జరిగే చంద్రగిరి నాలుగు గంగమ్మల జాతర అత్యుత్సాహంగా అంగరంగ వైభవంగా జరిగింది. చంద్రగిరి పాతపేట దిగువ వీధిలోని గంగమ్మ తల్లిని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కోడూరు అబ్బర్వర్ హేమాంభరదర రావు బుధవారం ఉదయం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు ఆయనను సాదరంగా ఆహ్వానించి దుశ్శాలు వాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. తెలుగుదేశం పార్టీ రామిరెడ్డి పల్లె పంచాయతీ నాగయ్య గారి పల్లి యూనిట్ ఇంచార్జ్ నాగరాజ నాయుడు, హెచ్‌పి గ్యాస్ బాలాజి, దిగువ వీధి గంగమ్మ బలి పినపెద్ద పాకాల సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పిచ్చాటూరు: కీలపూడి గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం ఎమ్మెల్యే కీలపూడి గ్రామ సచివాలయానికి చేరుకొని ఉద్యోగుల హాజరు పట్టీని పరిశీలించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకునేందుకు చర్యలు

విశాలాంధ్ర-గూడూరు: దిత్వ తుపాను కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులను ఆదుకునేందుకు చర్యలు చేపడతామని వీవర్స్ డెవలప్మెంట్ అధికారి విజయ నంద్, తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతంలో చేనేతల ఇంటింటికి వెళ్లి మగ్గం గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుపాను కారణంగా మగ్గం గుంతల్లో నీరు చేరి చేనేతలు జీవనోపాధి కోల్పోయారన్నారు. వారికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. వీరి వెంట మాజీ చేనేత సొసైటీ అధ్యక్షులు కటికాల శ్రీనివాసులు, రాజనాల, రాయవరపు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొమ్ము వీరుడు ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-గూడూరు: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో కొమ్ము వీరుడు దేవాలయ నిర్మాణానికి 50 వేల రూపాయలను మంగళ పూరుకి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి అందజేశారు. ఈ విరాళాన్ని దేవస్థాన సభ్యులకు గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య, అట్ల శ్రీనివాసులు రెడ్డిలు కలిసి బుధవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బిందె నీటి కోసం కోటి అవస్థలు

జోరు వాన అయిన తాగు నీటికి తంటాలు

కూతవేటు దూరంలో సచివాలయం

పట్టించుకోని పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర-దక్కిలి: మండలంలోని నరసనాయుడు పల్లి గ్రామంలో గత 10 రోజులు నుండి తాగు నీటికి అవస్థలు పడుతున్న అధికారులు పట్టించుకోక పోవడంతో బిందె నీటి కోసం కోటి అవస్థలు పడక తప్పడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ విషయమై గ్రామస్తులు త్రాగునీరు రాక అవస్థలు పడుతూన్నామని పలుమార్లు పంచాయతీ అధికారులు దృష్టికి తీసకపోయిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఓవక్క తూఫాను... మరో పక్క తాగు నీటి కష్టాలు.. ఎటు చూసిన నీళు ఉన్నా తాగేందుకు గ్లాసు నీళ్లు కరువు అన్ని వున్నా అల్లుడు నోట్లో శని.... అనే చందాగా నరసనాయుడు పల్లి గ్రామస్తులు దుస్థితి. అధికారులు తుఫాన్ వస్తుంది. భయటకు రావద్దు అత్యవసర సమయంలో మాత్రమే బయట రావాలని ఆదేశాలు జారిచేస్తున్నా మండల అధికారులు, దీంతో గత 10 రోజులు నుండి గుక్కెడు నీటికి కోసం కోటి కష్టాలు తప్పడం లేదు. తాగు నీటి సమస్య గ్రామంలో త్రాగునీరు రావడంలేదు. మండల కేంద్రం దక్కిలి పంచాయతీకి కార్యాదర్శి లేదు. ఇన్చార్జిగా పంచాయతి కార్యదర్శికి గ్రామస్తులు పలుమార్లు వాటర్ ట్యాంక్ నుండి త్రాగునీరు రావడం లేదని తెలియజేసిన పట్టించు కోలేదని తెలిపారు. ఇకనైనా దక్కిలి మండల పంచాయతీ అధికారులు గ్రామంపై దృష్టి పెట్టి తాగు నీటి కొరత తీర్చాలని తెలిపారు.

పుదుకుప్పంలోని పలు ఆలయాల్లో చోరీ



విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం పుదుకుప్పం గ్రామంలోని పలు ఆలయాల్లో చోరీ చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా. మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కొందరు ఆలయాల తలుపుల బీగాలను పగలగొట్టి లోనికి ప్రవేశించి అమ్మవారి అలంకరించిన బంగారు నగరతోపాటు హుండీలను పగలగొట్టి అందులోనే నగదును అపహరించుకుని వెళ్లారు. ఈ క్రమంలో అంకాలమ్మ దేవాలయంలో నాలుగు గ్రాముల బంగారు, రోజమ్మ గుడిలో మరో నాలుగు గ్రాముల బంగారు ఆభరణాలను, ఓం శక్తి గుడిలో హుండీ పగలగొట్టి దుండగులు దోచుకెళ్లినట్టు స్థానికులు ఆరోపించారు. మూడు ఆలయాల్లో కూడా బంగారు ఆభరణాలతోపాటు హుండీ సొమ్ము దాదాపు పదివేల రూపాయలు నగదును కూడా అపరించుకొని వెళ్లారు. చోరీపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు గ్రామస్తులు చెప్పారు.

విజన్‌తో మండల సమాఖ్యల అభివృద్ధిపై శిక్షణ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి 'విజన్ (కల) మాడ్యూల్ 1' శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో తిరుపతి రూరల్ సమైక్య కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని పది మండలాల ఎపియం, సి.సి., అకౌంటెంట్‌లు పాల్గొన్నారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమానికి తిరుపతి జిల్లా డిఆర్డిఏ పిడీ టి.ఎన్. శోభన్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి సంఘంలో ఉన్న మహిళకు విజన్ (కల) ఉండాలని, ఆ విజన్ను కార్యరూపంలోకి తీసుకురావడానికి సుదీర్ఘ ప్రణాళిక అవసరమని ఆయన తెలిపారు. సుస్థిర జీవనోపాధి ఏర్పాటుతో ప్రతి మహిళ ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలనే అవసరాన్ని వివరించారు. సంఘం, గ్రామ, మండల సమాఖ్యలు తమ విజన్ను అమలు చేసినప్పుడే మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి సాధ్యమవుతుందని శోభన్ బాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిడీ ప్రభావతి, డిపిఎం వెంకటేష్, మాధవి, ట్రైనర్లు మునెయ్య, నరసింహులు, అలాగే పది మండలాల వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

సందర్శకులులేక వెలవెలబోతున్న తలకోన వాటర్ ఫాల్స్

విశాలాంధ్ర-యర్రావారిపాలెం: రాష్ట్రం నలు మూలల నుండి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే యాత్రికులతో నిత్యం సందడిగా ఉండే తలకోన వాటర్ ఫాల్స్ దిత్వా తుఫాన్ ప్రభావంతో నిర్మానుష్యంగా మారింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం ప్రభావంతో జలాశయానికి వెళ్లే చెక్ పోస్ట్ ను ఉన్నతాధికారుల ఆదేశాలతో ఫారెస్ట్ అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో వాటర్ ఫాల్స్ పరిసర ప్రాంతాలు పాచికట్టడం, కొండల చరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా వాటర్ ఫాల్స్‌కు వెళ్లే యాత్రికులను ఫారెస్ట్ సిబ్బంది లోనికి అనుమతించట్లేదని తెలిపారు.

వడ్డిపల్లిలో తాగునీటి సమస్య

విశాలాంధ్ర-కల్లూరు: మండలంలోని పాలెం పంచాయతీ వడ్డిపల్లిలో గత 15 రోజులుగా నీటి సమస్యతో బాధపడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న బోరు మోటర్, ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతు గురైందని, దాన్ని తీసికూడా వారం రోజులు అవుతుందని ఇంకా బాగు చేయలేదని తెలిపారు. కనీసం ట్యాంకర్లతో మంచినీరు తోలాలని గ్రామస్తులు తెలిపారు.

పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అనే కార్యక్రమానికి గాను సన్నద్ధం అవ్వడానికి మండల ప్రధానోపాధ్యాయ బృందంచే మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు సమావేశపరిచి విషయాలను ఏ విధంగా వారికి తెలియజేయాలి అనే విషయంపై మండల విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి, ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు శశి కుమార్ ప్రసంగించారు.

మల్లాం-నాయుడుపేట మార్గంలో రాకపోకలు నిలిపివేత

విశాలాంధ్ర-చిట్టమూరు: దిత్వా తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రహదారులు జలమయమయ్యాయి. మల్లాం-నాయుడు పేట మార్గంలో బాలచంద్రారెడ్డి నివాసం వద్ద వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడంతో చిట్టమూరు మండల పోలీసులు అప్రమత్తమై ఆ మార్గంలో వాహన రాకపోకలు నిలిపివేశారు. నీటి ప్రవాహం తగ్గేవరకు అటువైపుగా వెళ్లే ప్రయాణికులు నీటి ఉధృతి తగ్గేవరకు వాయిదా వేసుకోవాలని సూచించారు.

ఎస్సీ ఎస్టీ కేసు విచారించిన డిఎస్పీ

విశాలాంధ్ర-దక్కిలి: మండలంలోని చెన్న సముద్రం (తురకపల్లి) గ్రామం దళిత మహిళా దక్కిలి వరలక్ష్మిపై మిట్టపాళెం గ్రామంకు చెందిన శేఖర్ నాయుడు దాడి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయింది. ఆకేసును గూడూరు డిఎస్పీ గీత కుమారి బుధవారం విచారించారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ సోమవారం పొలం వివాదం మండలంలోని చెన్న సముద్రం గ్రామానికి చెందిన దక్కిలి వర లక్ష్మికి, మిట్టపాలెం గ్రామానికి చెందిన శేఖర్ నాయుడులకు వివాదం ఉండేది సోమవారం ఆమెపై దాడి చేయడంతో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది. ఇరు వర్గాలు వారిని విచారణ చేయడం జరిగింది. ఆమే వెంకటగిరి సిఐ ఎ.వి.రమణ ఎస్ఐ శివకుమార్ తదితరులు ఉన్నారు.

శివశక్తి గ్రూప్ నగదు స్వాహా

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని మంగళం పంచాయతీలోని జెట్టి గుండ్లపల్లి గ్రామానికి చెందిన శివశక్తి పొదుపు సంఘం నుండి సంఘమిత్ర లక్ష్మీదేవి 30 లక్షలు స్వాహా చేసిందని గ్రూప్ సభ్యులు బుధవారం రోజున వెలుగు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శివశక్తి గ్రూప్ మహిళా సభ్యులు మాట్లాడుతూ మాకు తెలియకుండా మా గ్రూప్ నుంచి లక్ష్మీదేవి 30 లక్షల రూపాయలను వేరే ఖాతాకు మార్చుకుని మోసం చేయడం జరిగిందని దీనివలన ఆ నగదు మొత్తం మేము కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాబట్టి సంఘమిత్ర లక్ష్మీదేవిపై చర్యలు చేపట్టి 30 లక్షల రూపాయలను రికవరీ చేసి శివశక్తి గ్రూపుకు జమ చేయాలని కోరుతున్నామన్నారు. మాకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తూనే ఉంటామని వారు తెలిపారు.

బాధిత కుటుంబానికి జడ్పీటిసి చేయూత

విశాలాంధ్ర-వాకాడు: మండల పరిధిలోని జెమిని కొత్తపాలెం గిరిజన కాలనీలో మానికల శీనయ్య, రవణమ్మ దంపతుల ఇంట్లో మంగళవారం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీకై మంటలు చెలరేగాయి క్షణాల్లో రెండు బీరువాలు, టీవీ, మంచం, ఫ్యాన్‌తోపాటు ఇంటి సొమ్ము పూర్తిగా కాలిపోయింది. నిరాశ్రయులైన ఆ కుటుంబాన్ని జడ్పీటిసి రౌతు రామకృష్ణ ఆయన అమ్మ రౌతు శంకరమ్మ స్వయంగా పరామర్శించాచి ప్రమాద వివరాలు తెలుసుకుని దంపతులకు ధైర్యం చెప్పారు. వెంటనే ఆ కుటుంబానికి కావాల్సిన నిత్యావసర సరుకులు, బట్టలు, బిందె, మంచం, చాప, ప్లేట్లు, గ్లాసులు, వంట సామగ్రి అందజేశారు. శంకరమ్మ స్వహస్తాలతో సామాను అందించి ఏమీ ఆందోళన వద్దు మీ పక్కన మేమున్నాం అని భరోసా ఇచ్చారు.

రేణిగుంటలో టిడిపి బలోపేతం దిశగా ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర-రేణిగుంట: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలంలో బుధవారం గత ఎన్నికలల్లో టీడీపీ బలహీనంగా ఉన్న పంచాయతీలోని పోలింగ్ బూత్ కన్వీనర్లతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహ యాదవ్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ప్రధానంగా రేణిగుంట జ్యోతి నగర్, తూకివాకం, గాజుల మన్యం గ్రామాల్లో బూత్ కన్వీనర్లతో సమీక్ష నిర్వహించారు. స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడి టీడీపీ ఓటు శాతాన్ని తగ్గడానికి గల కారణాలను లోతుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 1982 ఎన్టీ రామారావు ఎన్నికల నుంచి తూకివాకంలో కాంగ్రెస్ పార్టీ, తర్వాత వైయస్సార్సీపి మెజార్టీ వస్తుందని, గత ఎన్నికల్లో కేవలం 110 ఓట్లు మాత్రమే మైనస్ అయినట్టు తెలిపారు. రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసే ఒక ప్రణాళికతో ఒక్క పోలింగ్ బూత్ లో కూడా మైనస్ ఓట్లు రాకుండా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిశీలకుడిగా ప్రతి పంచాయితీ లో స్థానిక నాయకులతో కార్యకర్తలతో మాట్లాడి అంతర్గత వివాదాల పరిష్కారం దిశగా ముందుకు వెళతామని తెలిపారు. పంచాయతిలో నాయకులు, కార్యకర్తల తో విడివిడిగా మాట్లాడి సమగ్ర అధ్యయనం చేసి రిపోర్టును పార్టీ అధిష్టానానికి సమర్పిస్తామని తెలిపారు. రేణిగుంట జ్యోతి నగర్ లో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. గాజులు మన్యం రైతు భరోసా కేంద్రంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో తుడా చైర్మన్ దివాకర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షుడు నరసింహ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు మునస్వామి నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, బుజ్జి నాయుడు, నాదముని రెడ్డి, మేరీ, భాస్కర్ యాదవ్, కృష్ణ, మోహన్, మనోహరాచారి, మనీ, కిరణ్ పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-కల్లూరు: హిందూ సమ్మేళనంకి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆర్ఎస్ఎస్ నిర్వాహకులు మాదాసు పార్థసారథి తెలిపారు. మండలంలోని రాబోవు రోజుల్లో తలపెట్టిన హిందూ సమ్మేళనం కోసం ముందస్తు యువజన కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు, ఆలయాల పరిరక్షణ తదితర వాటిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమాజారక్షకుడు మాదాసు పార్థసారథి, పుట్ట అనిల్, యుగంధర్, ఎన్ఎస్ కిషోర్, బొక్కసం విజయకుమార్, వంశీ కృష్ణ, ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రంలో 'రైతన్న మీకోసం' వర్క్ షాప్

విశాలాంధ్ర-కల్లూరు: రైతన్న మీకోసం రైతు వారోత్సవాలలో భాగంగా కల్లూరు రైతు సేవా కేంద్రంలో డిపిఎం వాసు రైతులతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతే దేశానికి వెన్నెముకని, రైతు బాగుంటే దేశం బాగుంటుందని రైతులకు అన్నిటి పైన అవగాహన కల్పించాలని ఈకార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులతో ప్రభుత్వం నుంచి సబ్సిడీ ద్వారా వచ్చే విత్తనాల గురించి పంటలకు ఉపయోగించే పరికరాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కరుణాకర్ నాయుడు, అన్సర్ భాష, అబ్బాస్, రైతులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫాన్ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం పంచాయతీ కేంద్రంలోని వైద్యాధికారుల సమక్షంలో డా. పద్మావతి ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ తీర్థం గ్రామ ప్రజలకు స్క్రబ్ టై ఫస్ వ్యాధి పై అవగాహన కల్పించడం జరిగింది. స్క్రబ్ టై ఫస్ అనేది ఒక బిగ్గర్ అనెచిన్నపురుగు కాటువల్లవచ్చే ఇన్ఫెక్షన్, ఇది సాధరణంగా పొలాలు గడ్డిపొదలు, పశువుల కాటిళ్ళు వంటి ప్రాంతాల్లో ఎక్కువుగా ఉంటుందని, కుట్టినచోటు నల్లటి మచ్చలు ఏర్పడుతాయని, ఈవ్యాధి వచ్చినప్పుడు 5రోజుల వరకు జ్వరం, శరీరంపై నల్లమచ్చలు, తలనొప్పి, శరీరనొప్పులు, శ్వాసలో యిబ్బంది వుంటుందని, పొలాలు లేదా గడ్డి ఉన్న ప్రాంతాలకు వెళ్లే టప్పుడు పూర్తి చేతులకు గ్లౌసులు షర్టు పూర్తి ప్యాంటు, మూసివున్న బూట్లను ధరించాలని నేలపై కూర్చోవడం అయితే గుడ్డ ఉపయోగించాలని ఇంటి చుట్టు శుభ్రతపాటించడం, ఎలుకలను లేకుండా నియంత్రించాలని,ఇది మనుషుల నుండి మనుషులకు రాదు కాబట్టి బిగ్గర్ కాటు ద్వారానే వస్తుందని తెలుసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బేబీ, ఆశ పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం రాళ్ళబుద్ధుగూరు గ్రామంలో రాత్రి అయ్యప్ప స్వామి వారిని ట్రాక్టర్పై పుర వీధుల్లో ఊరేగించారు. స్వామివారిని అలంకరించి అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ ప్రత్యేక పూజలు జరిపించడం జరిగినది. అనంతరం అయ్యప్ప మాల ధరించిన భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

మినీ గురుకులంలో విద్యార్థినులకు బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్

విశాలాంధ్ర-గూడూరు: ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ వారి వారి బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని శ్రీకృష్ణ సేవా సమితి, తిరుపతి జిల్లా టెన్ని కాయిట్ అధ్యక్షులు డాక్టర్ (బండి శ్యామ్ సుందర్ రావు) మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని మినీ గురుకులం(బాలికలు) నందు మయూరి శ్యామ్ యాదవ్, చెన్నూరు ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం సహకారంతో 97 మంది పిల్లలకు బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్(బ్లడ్ గ్రూప్) నిర్వహించి వారి వారి బ్లడ్ గ్రూప్ ను తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మినీ గురుకులం హెచ్ఎం కెవి.రజనీకుమారి మాట్లాడుతూ పిల్లలందరికీ బ్లడ్ గ్రూప్ టెస్ట్ చేసి వారి వారి బ్లడ్ గ్రూప్స్ ను తెలియజేసిన దాత మయూరి శ్యామ్ యాదవ్ కు కృతజ్ఞతలని అదేవిధంగా హెల్త్ సూపర్వైజర్ మస్తానయ్య, ల్యాబ్ టెక్నీషియన్ దినేష్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ నూర్ భాషా, యమ్.ఎల్.హెచ్.పి చాలీసా ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాత మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ఏదైనా అత్యవసర సమయంలో మీకు రక్తం అవసరమైనప్పుడు మీ బ్లడ్ గ్రూప్ తెలిసి ఉంటే, మీకు తొందరగా రక్తాన్ని అందించే అవకాశం ఉందని కాబట్టి మీరందరూ మీమీ బ్లడ్ గ్రూప్స్ ను తెలుసుకోవడం ఎంత అవసరమని, అందుకోసమే మీ బ్లడ్ గ్రూప్స్ మీకు తెలియాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కెవి రజనీకుమారి, దాత మయూరి శ్యామ్ యాదవ్, హెల్త్ సూపర్వైజర్ మస్తానయ్య వారి సిబ్బంది, ఉపాధ్యాయునులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నాలుగు గంగమ్మల జాతరలో తుడా చైర్మన్

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో నాలుగు గంగమ్మల జాతర మహోత్సవంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జమ్మండ్ల వీధి, ఆకుతోట నడి వీధి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నడి వీధి గంగమ్మ ఆలయాలకు విచ్చేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

'రైతన్న మీకోసం' వర్క్ షాప్

విశాలాంధ్ర-కార్వేటినగరం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కార్వేటి నగరం మండలంలోని కలికిరి ఇండ్లు కార్వేటి నగరం గ్రామాలలో 'రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమాన్ని జిల్లా ఏరువాక కేంద్రం, చిత్తూరు, 'ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు కో- ఆర్డినేటర్, డా. ఎ.రామకృష్ణా రావు, మండల వ్యవసాయ అధికారి, ఆర్.హేమలత, బుధవారంరైతు సేవా కేంద్రం వివిఎలు చైతన్య, సుమ సంయుక్తంగా కలిసి నిర్వహించడం జరిగినది. రైతన్న మీకోసం వర్క్ షాప్ లో ప్రిన్సిపల్ సైంటిస్ట్ - కో-ఆర్డినేటర్, డా. రామకృష్ణా రావు మండల వ్యవసాయ అధికారి కార్విక నగరం ఆర్ హేమలత సంయుక్తంగా కలిసి రైతులతో ముఖాముఖి చర్చాగోష్టి నిర్వహించి రబీ 2025-26 రాబోయే 'ఖరీఫ్ 2026' రబీ 2026-27 పంట కాలాలకు గాను కార్యాచరణ ప్రణాళికలు గుర్చి చర్చించి ప్రణాళికలను రూపొందించడం జరిగినది. రైతన్న మీకోసం వర్క్ షాప్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశాన్ని లైవ్ ప్రోగ్రాం ద్వారా రైతులందరూ వినిపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు యూరియా కు ప్రత్యామ్నాయంగా పంటలు జనుము, జీలుగ, అలసంద, మరియు పిల్లి పెసర వంటి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని, అలాగే సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 'వ్యవసాయ పనిముట్లు", జీవన ఎరువులు, పసుపు రంగు జిగురు అట్టలు, నీలి రంగు జిగురు అట్టలు, లింగాకర్షణ బుట్టలు అన్నీ కూడా రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందరికీ అందే విధంగా చూడాలని కోరారు. ఆర్, హేమలత మండల వ్యవసాయ అధికారి కార్వేటి నగరం మొబైల్: 8331057817డా. ఏ. రామకృష్ణా రావు ప్రిన్సిపల్ సైంటిస్ట్ - కోఆర్డినేటర్ జిల్లా ఏరువాక కేంద్రంచిత్తూరు మొబైల్: 9866021755

ప్రత్యేక ప్రతిభావంతులను అందరితో సమానంగా చూడాలి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: స్థానిక ప్రాథమిక పాఠశాల నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష అభియాన్ పిఒ వెంకటరమణ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులైనటువంటి విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చుతున్న అవకాశాలను అందిపుచ్చుకొని మనోధైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రత్యేక ప్రతిభావంతులను మిగతా విద్యార్థులతో పాటు సమానంగా చూడాలని కోరారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడా, డ్రాయింగ్, వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. వారికి 7 వేల రూపాయలు విలువచేసే టిఎల్ఎం కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు శెట్టి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ మధు, క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బరామయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత ఉపాధ్యాయులు రెడ్డమ్మ, విజయ్ కుమారి, కళామందిరి, కుమారి మరియు సిఆర్పి కుమారి మొదలగువారు పాల్గొన్నారు.

కపిలేశ్వరాలయంలో ఘనంగా కృత్తిక దీపోత్సవం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుపతి శ్రీ కపిలేశ్వరాలయంలో కృత్తిక నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం కృత్తికా దీపోత్సవం ఘనంగా జరిగింది. సాయంత్రం గర్భాలయంలో, ఆ తరువాత శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయ గోపురం, శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయ గోపురం, ధ్వజస్తంభంపైన దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ఊంజల్ మండపంలో ఆకట్టుకునేలా శివలింగం, శూలం ఆకృతిలో ప్రమిదలు వెలిగించారు. ఆ తరువాత జ్వోలాతోరణం వెలిగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ కెపి చంద్రశేఖర్, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం: ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలకు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న, ఇతర కారణాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు మొత్తం రూ. 37,40,528 మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే నాని వెల్లడించారు. ఈ సంబంధిత అంశాలను ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, సీఎం వెంటనే స్పందించి బాధితులకు సహాయనిధి మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. తదనంతరం లబ్ధిదారుల చేతులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే నాని, కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. తమ కుటుంబాలను ఆదుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జలహారతిలో ఎంఎల్ఏ అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని కట్టమీద గంగమ్మ చెరువు నిండి మొరవ పోతున్న కారణం చేత జలహారతి కార్యక్రమాన్ని పలమనేరు నియోజకవర్గం శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా జరిపించారు. పురోహితులు వేదమంత్రాలు చదువుతూ గంగమ్మ తల్లికి నీరాజనాలు అర్పించారు. కార్యనిర్వాహక సభ్యులు తెలుగు దేశం మండల అధ్యక్షులు కిషోర్ గౌడ్, రాధమ్మ, మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జలహారతిని జయప్రదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుబ్రహ్మణ్యం శెట్టి భువనచంద్ర గౌడ్ అరుణ్ గౌడ్ అమ్రేష్ రాజేష్ మంజునాథరెడ్డి నరేష్‌రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ

విశాలాంధ్ర-వెంకటగిరి: మండలంలోని సోమసాని గుంట గ్రామమునందు పక్కనే ఉన్న చెరువు కట్ట తెగి ఆ నీరు ఇళ్లల్లోకి ప్రవేశించి అక్కడ ఉన్న పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అయ్యి మూడు రోజుల నుంచి వంట చేసుకోకుండా ప స్తులు ఉన్నారు ఇది తెలుసుకున్న వెంకటగిరి వీధి విక్రమదారుల సంఘం ప్రెసిడెంట్ ఎస్వీ నరసింహులు మరియు మునీంద్ర వెంటనే అక్కడికి వెళ్లి వారికి చీరలు మరియు ఆహార పొట్లాలు పంచి అందరిని విచారించి వచ్చినారు వెంకటగిరి రూరల్ మండలం సిపిఐ ప్రెసిడెంట్ నరసింహులు ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని వీరిని ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. కార్యక్రమంలో జాన్, శివ పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-పుంగనూరు: డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చిత్తూరు పర్యటన గురువారం రోజున ఉండడంతో నియోజక వర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ జనసేన నాయకులు కోలాస్యం శేఖర్ పిలుపు నివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి రేణిగుంట ఎయిర్పోర్ట్ కు ఉదయం 9 గంటలకు విచ్చేయడం జరుగుతుందని తిరుపతి ఎయిర్పోర్ట్ నుండి చిత్తూరు కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా రోడ్డు మార్గాన వెళ్లడం జరుగుతుందన్నారు. కాబట్టి మనమంతా తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయపడ్డ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం రాళ్ళ బుద్దుగురు సమీపంలో నవంబర్ 22వ తేదీ బైక్ పై వెళుతూ అదుపుతప్పి పడిపోవడంతో రేగడ దిన్నేపల్లి కి చెందిన వెంకటాద్రి (33)కి తీవ్ర గాయాలైనాయి.అతనిని బెంగుళూరు ఆసుపత్రికి తరలించిగా డిసెంబర్ నెల రెండవ తేదీ రాత్రి మరణించడం జరిగినది. రాళ్ల బుద్దుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వర్షాల ప్రభావంపై సన్నారెడ్డి ఆరా



విశాలాంధ్ర-చిట్టమూరు: చిట్టమూరు మండల ప్రాంతంలో దిత్వా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చిట్టమూరు మండలం వైయస్సార్సీపీ మండల కన్వీనర్ చెన్నారెడ్డి శ్రీనివాసుల రెడ్డి స్థానిక వైఎస్ఆర్సిపి శ్రేణులతో స్థానిక నాయకులతో సమావేశమయి వర్షాల ప్రభావం పై ఆరా తీశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాల ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొనే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి మన వంతుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

ఘనంగా కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి స్కంధ పుష్కరిణీ సమీపంలో కుమార గిరిపై వెలసి ఉన్న వల్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవాన్ని బుధవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు. అభిషేకాలు చేపట్టారు. అనంతరం స్వామివారిని పట్టువస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహిళా భక్తులు ఆలయంలో ఈశ్వరలింగాన్ని ఏర్పాటు చేసి ఆలయంలో 2016 దీప నేతి దీపాలను వెలిగించారు. సాయింత్రం కందుకూరి భూపతి రెడ్డి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలోఆలయ ఆవరణం లో ఓం ఏర్పాటు చేసి పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. అదే విధంగా కుమార గిరిపై స్వామివారికి 10 కిలోల నెయ్యితో అఖండ జ్యోతిని వెలగించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో కృష్ణనాయక్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులకు శిక్షణ

విశాలాంధ్ర-గుడిపాల: మండలంలోని మహిళా సమైక్య కార్యాలయంలో ఈ బుధవారం నుంచి నాలుగు రోజులపాటు సిబిఎంసిఎల్ఎఫ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఎంపీడీవో శిరీష ఆధ్వర్యంలో ప్రారంభమైన శిక్షణ కార్యక్రమంలో సమైక్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సంస్థల బలోపేతం, ఆర్థిక ఆర్థికేతర అంశాలు, సహకార సంఘాల చట్టాలు, నాయకత్వ నైపుణ్యాలు, జీవనోపాధి కార్యకలాపాల అమలు వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించడం ఈ శిక్షణ యొక్క ముఖ్య లక్ష్యం. జిల్లా స్థాయి అధికారులైన ఐబీ ఏపీఎం సుబ్బారెడ్డి, ఏపీఎం కల్పలత, ఏపీఎం మొగిలి ఈశ్వరయ్య శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రొంపిచెర్ల, తవణంపల్లె, గుడిపల్లె, నగిరి, నింద్ర, కార్వేటినగరం, సదం, గుడిపాల ఏపీఎంలకు చెందిన ఐసీసీ, ఎంఎస్ఏలు, డీఎంజీలు మరియు గుడిపాల సమైక్య ఈసీకి చెందిన మొత్తం 33 మంది సభ్యులు హాజరయ్యారు.

శివశంకర్‌ను పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం మీదగా శబరిమలై యాత్ర వెళుతున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ ను కుప్పం నియోజకవర్గ మాజీ ఇన్చార్జి శివశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కుప్పం పట్టణంలోని తిరుపతి గంగమాంబ అమ్మవారిని గుడిసె దేవానంద్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శివశంకర్ తో మాట్లాడారు. కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉన్న శివశంకర్ మళ్లీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేయాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల శివశంకర్ గత కొంతకాలంగా కుప్పం నియోజకవర్గ పరిధిలో బిజెపి పార్టీకి దూరంగా ఉండడం బాధాకరమన్నారు. పార్టీకి ఎంతమంది నాయకులు కార్యకర్తలు ఉన్న పార్టీ బలోపేతానికి పనిచేసే ఏ ఒక్క కార్యకర్తను వదులుకునే ఉద్దేశం భారతీయ జనతా పార్టీకి లేదన్నారు. ఇందులో భాగంగానే శివశంకర్ మళ్లీ పార్టీకి ఆహ్వానిస్తున్నామని, ఇది మొదలు ఆయన నియోజకవర్గ పరిధిలో పార్టీ తరపున ప్రతి కార్యక్రమంలోను చురుగ్గా పాల్గొనాలని కోరారు. నాయకుడికి, కార్యకర్తకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, శివశంకర్ కు సైతం పార్టీ తరుపున తాము ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. గుడుపల్లి మండల పార్టీ అధ్యక్షులు రామచంద్ర కుప్పం టౌన్ నాయకులు ఇంద్రన్ మరియు భరత్ చిన్న, మైనార్టీ నాయకుడు ఇమ్రాన్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురేందర్ నాయక్

విశాలాంధ్ర-చౌడేపల్లి: చిత్తూరు జిల్లాలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం తరుపున జరిగిన ఎలక్షన్ నందు చౌడేపల్లి మండల సర్వేయరు బనావత్ సురేంద్ర నాయక్ ను చిత్తూరు జిల్లా (జిల్లా బాడి) నందు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఆర్.వై.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ప్రతీ గ్రామంలో 'రైతన్న మీకోసం'

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం నియోజకవర్గం లోని ప్రతీ రైతు సేవ కేంద్రాల దగ్గర, ప్రతీ గ్రామంలోను రైతన్న మీకోసం కార్యక్రమం ను ఆర్.వై.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్క్ షాప్ లో భాగంగా అక్కడ సమావేశమయిన, రైతులకు, ప్రజలకు ప్రకృతి వ్యవసాయం పై ఆర్.వై.ఎస్.ఎస్ సిబ్బంది అవగాహనకల్పించడం జరిగింది. బీజామృతం, ఘణజీవామృతం, ద్రవ జీవామృతము, నీమాస్త్రం తో పాటు పలు కాషాయాలు తయారీ విధానము ను రైతులకు నేర్పించడం, వాటి వినియోగం లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రధాన పంటలో అంతరపంటలు వేసుకోవడం వలన కలిగే ఉపయోగాలు తెలియజేసారు. పిఎండిఎస్, ఆర్ డి ఎస్ విధానలు, ఎటిఎం, ఏ గ్రేడ్, న్యూట్రి గార్డెన్స్, యూనివర్సల్ మోడల్స్, ప్యాడీ ఎల్ షేప్ బండ్ మోడల్స్, కిచెన్ గార్డెన్స్ గురించి తెలిపారు. ప్రకృతి వ్యవసాయం తో జీవ వైవిధ్యత ను పెంపొందించడం సాధ్యం అని, ప్రకృతి వ్యవసాయం వలన, నేల తో పాటు ప్రకృతి వ్యవసాయం లో పండిన కూరగాయలు ఆకుకూరలు వినియోగంతో ప్రజలు ఆరోగ్యంగా ఉండొచ్చని ప్రజలకు రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఆర్.వై.ఎస్.ఎస్ డిపిఎం అమృతవల్లి, నోడల్ ఆఫీసర్ బాజీబాబు, ఆర్.వై.ఎస్.ఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పీఈఎస్‌లో బి.ఎస్.సి నర్సింగ్ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం నందు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫస్ట్ ఇయర్ బి.ఎస్.సి నర్సింగ్ 21వ బ్యాచ్ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం పిఈఎస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. హెచ్.ఆర్. కృష్ణరావు, డీన్ ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. ఆయన నర్సింగ్ విద్య యొక్క ప్రాముఖ్యతను, రోగి సేవలో కరుణ మరియు నైతికత యొక్క కీలక పాత్రను విశదీకరించారు. డా. సుబ్రమణ్య ఎన్.కె., మెడికల్ సూపరింటెండెంట్, డా. వి.ఎస్.ఎస్.ఆర్. ర్యాలి, వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు నర్సింగ్ రంగంలో క్రమశిక్షణ, సేవాభావం, విజ్ఞానపిపాసను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రిన్సిపాల్, పిఈఎస్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ డా. అభిరామి స్వాగత ప్రసంగం చేశారు. ఆమె కొత్తగా చేరిన విద్యార్థులకు విద్యాసంస్థ నియమాలు, విద్యా పథకం, శిక్షణా విధానాల గురించి సమగ్రంగా తెలియజేశారు. కార్యక్రమం ముగింపులో మిస్టర్ డానిల్, వైస్ ప్రిన్సిపల్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కొత్తగా చేరిన 21వ బ్యాచ్ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు.

పునరావస కేంద్రంలో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-చిట్టమూరు: దిత్వా తుఫాన్ ప్రభావం తో మండలంలో భారీ వర్షాలు పడడంతో లో తట్టు ప్రాంతమైన గుణ పాడు రెవిన్యూ పరిధిలో గల గిరిజన కాలనీకి చెందిన 12 కుటుంబాలు నీట మునగడంతో ఆ కుటుంబాలను చిట్టమూరు తాసిల్దార్ నరేష్ ఆధ్వర్యంలో గుణపాడు బీసీ హాస్టల్ కు తరలించారు. వారికి మెడికల్ డిపార్ట్మెంట్ వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించి, అనంతరం భోజన వసతి కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వర రావు, సబ్ ఇన్స్పెక్టర్ చిన్న బలరామయ్య, డిప్యూటీ తాసిల్దార్ నిరంజన్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన స్వనిధి సంకల్ప అభియాన్ పథకము ద్వారా 966 మంది వీధి విక్రయ దారులకు రూ. 2.28 కోట్ల చెక్కును మరియు 9 మంది విభిన్న ప్రతిభ వంతులకు రూ. 66 వేల చెక్కును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీధి విక్రయదారులకు గుర్తింపు కార్డులను సైతం ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పేదలను ఆర్థికంగా అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను చేపడుతున్నదన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వం కల్పిస్తోన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు రావాలని ఆయన కోరారు. ఇలా ఉండగా పేదలకు రుణాలను అందించి సహకరించిన పలువురు బ్యాంకర్లను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రవిచంద్ర బాబు, మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి,లీడ్ బ్యాంక్ మేనేజర్ హరీష్, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, మెప్మా సీఎంఎం బాబాలతో పాటు నాయకులు కుట్టీ, గిరి, నాగరాజు, ఖాజా, మదన్, బిఆర్సీ కుమార్, చాంద్ బాషా, నదీం, శ్రీనివాసులు, చిన్నీ తదితరులున్నారు.

'రైతన్న మీకోసం' జిల్లా వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని కొలతూరు రాయలపేట గ్రామాల్లో బుధవారం సర్పంచ్ రవి అధ్యక్షతన రైతన్నా మీ కోసం వర్క్ షాప్ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి జె మురళి పాల్గొన్నారు పుంగనూరు ఏడి ఏసి శివకుమార్ రాయలపేట వెటర్నరీ డాక్టర్ వ్యవసాయ అధికారి ఏపీ సీఏన్ఎఫ్ సిబ్బంది మార్కెట్ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ ఆర్.ఎస్.కె ఇంచార్జ్ రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం లైవ్ టెలికాస్ట్ ను రైతులతో కలిసి చూడడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులందరూ ఈ సమగ్ర ప్రణాళికలో భాగం కావాలని ప్రతి ఒక్క రైతు ప్రస్తుతం ఉన్న ఆదాయం కన్నా ఎక్కువ ఆదాయం వచ్చేలా రైతు సేవ కేంద్రం పరిధిలో ప్రణాళిక రూపొందించుకొని తదుపరి పంట కాలంలో అమలుపరచవలసని రైతులకి తెలియజేయడం జరిగినది నీటి భద్రతఎరువుల వాడకం మీద రైతులకు అవగాహన కల్పించారు

వైకల్యం ఒక స్థితి మాత్రమే అడ్డంకి కాదు

విశాలాంధ్ర-గంగవరం: గంగవరం మండలం జడ్పీ హైస్కూల్ నందుగల భవిత భవనం నందు ప్రతిభావంతులకు పలమనేరు మండల న్యాయ సేవా అధికార సేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ ఆదేశాలు మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో పలమనేరు అడ్వకేట్స్ బారసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్. భాస్కర్ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికి మాత్రమే మనసుకు కాదు అని తెలిపారు. అలాగే వారిపై జాలిచూపడం,లోపా న్ని ఎత్తి చూపడం, హేళన చేయడం మానవత్వం కాదని తెలిపారు. మనకు వీలైతే వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి అందరిలో ఒకరిగా బ్రతకనిద్దామని తెలిపారు. వైకల్యం అనేది ఒక స్థితి మాత్రమే అడ్డంకి కాదు అని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ షేక్ షరీఫ్, గంగవరం మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, హై స్కూల్ హెచ్.ఎం. చెంగల్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రసాద్, రిటైర్డ్ ఆర్మీ వెంకటస్వామి, ఐఆర్టీలు సురేఖ,త్రిలోక్, కోర్టు సిబ్బంది మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'రైతన్న మీకోసం' వారోత్సవాలు పూర్తి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మండలం నందు బుధవారం రైతన్న మీకోసం వారోత్సవాలు పూర్తి కావడం జరిగినది. ఈ సందర్భంగా మండలం నందు గల ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగినది మరియు రైతు సేవ కేంద్రం పరిధిలో ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు వినిపించడం జరిగినది. ఇందులో భాగంగా యాక్షన్ ప్లాన్ కి సంబంధించి పంట స్థితిగతులు మరియు యాజమాన్య పద్ధతుల మీద జీకేపల్లి మరియు యాతలూరు రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరిగినది. అంతేకా కుండా రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం గురించి రైతులకు వివరించడం జరిగినది. యాజమాన్య పద్ధతులు, నేల సమతుల్యత మరియు పంట రకాలపై తిరుపతి జిల్లా నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు జిఎం హేమలత, జిపి లీలావతి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి పి.సుజాత, గ్రామ వ్యవసాయ సహాయకులు కే.శ్రీ ప్రియ, రైతులు పాల్గొన్నారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తడ: బంగాళాఖాతంలో ఏర్పడ్డ దిత్వా తుఫాను కారణం గా భారీ వర్షాలు కురిసిన నేపథ్యం లో తడ మండ లం లోని తుపాన్ ప్రభావిత ప్రాంతాలను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పరిశీలించి ప్రత్యక్షంగా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వాటెంబేడు గ్రామం మరియు వాటంబేడు కుప్పం, కారిజాత, కాదలూరు పరిసర ప్రాంత ముంపు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం ఆయా ప్రాంత ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో డ్రైన్, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి సంబంధిత అధికారులను జరిగిన పంట నష్టం పై సర్వే చేసి సమగ్ర నివేదిక అందజేయాలని అధికారులకు తెలియజేశారు.కాదలూరు గ్రామంలో బ్రిడ్జిపైగా ప్రవహిస్తున్న నీరు ప్రజలకు ప్రమాదకరంగా మారుతోందని ఈ ప్రాంతానికి హై-లెవల్ బ్రిడ్జ్ అవసరమని సంబంధిత శాఖకు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్,సెల్వం,పలణి, సుదర్శన్, ఏకాంబరం, జయపాల్, సుధా,మాజీ సర్పంచ్ చంద్రయ్య, తాసిల్దార్ యన్ శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కి మెమోరాండం

విశాలాంధ్ర-వెంకటగిరి: మున్సిపల్ కార్మికులకు పాత అనగా 2016 సం. బకాయిలు వెంటనే చెల్లిం చాలి అంటూ మున్సిపల్ కార్మికులకు పాత బకా యిలు ఇవ్వాలని కమిషనర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్(అనుబంధం)రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ మాట్లాడుతూ 2016 జీవో నెంబర్ 151 ప్రకారం ప్రతి ఇంజనీరింగ్ భాగం మరియు ఇంజనీరింగ్ విభాగం మరియు ఆఫీస్ విభాగం నందు పనిచేస్తున్న వర్కర్ల కు కార్మికుడికి 1000 రూపాయలు చొప్పున 9 నెలలు, మరియు సానిటరీ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు వర్కర్లకు, 6 నెలలు ఎరియర్స్ వేతన బకాయలు ఇవ్వాలని అన్నారు మరియు చనిపోయిన కార్మికులకు, ఎక్స్ గ్రేజీవ్ ఇవ్వాలి, మరియు 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు వారి కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి, బకాయిలు వెంటనే కార్మికుల ఖాతాలోకి జమ చేయాలి అంటూ ఇప్పటివరకు ప్రతి నెల వేతనాలు సక్రమంగా ఇస్తున్న కమిషనర్ కి కార్మికుల పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ అదే విధంగా అరియర్స్ బకాయిలు కూడా వెంటనే కార్మికులకి ఇప్పించాలని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో కార్మికులు నాయకులు, అశోక్, కందప్ప, మునిరాజా, సురేష్, సుబ్బయ్య, రవి, రాజా, కుమార్ ప్రసాద్, ప్రశాంత్, శ్రీనివాసులు, నరసింహులు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనముగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-పూతలపట్టు: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా చిత్తూరులోని జ్యోతిరావ్ పూలే (బిసి) భవనంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్ ఐఏఎస్, డిఆర్ఓ మోహన్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా మండలానికి చెందిన ఏపీ దివ్యాంగుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషి, దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పై దివ్యాంగులకు విస్తృతంగా అవగాహన కల్పించడం, జిల్లాలో దివ్యాంగులపై జరిగిన దాడులు, భూమి సమస్యలు, కుటుంబ కలహాలు, దివ్యాంగులను మోసగించిన ఘటనలపై ఇప్పటి వరకు 97 దివ్యాంగుల అట్రాసిటీ కేసులు నమోదుకు కృషి చేసినందుకు గాను జిల్లా అధికారులు ప్రశంసిస్తూ చిత్తూరు జిల్లా విభిన్న ప్రతిభావంతుల హిజ్రాల వయావృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ విక్రమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధికారుల చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇకపై కూడా జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని దివ్యాంగుల కొరకు జిల్లా కేంద్రంలో దివ్యాంగుల కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులను, జిల్లా అధికారులను కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయం అని కొనియా డారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి దివ్యాంగులను చైతన్య పరిచేందుకు సహకరించాలని ఎస్పీ ని కోరినట్లు వారు తెలిపారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారంలో తనకు సహకరించిన అధికారులకు జేఏసీ నాయకులకు, సభ్యులకు, మిత్రులకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇందుకు కారణమైన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగుల ఆత్మవిశ్వాసం అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర-బాలాయపల్లి: అన్ని రంగాల్లో దివ్యాంగుల విశ్వాసం, పట్టుదల అందరికీ ఆదర్శంగా ఉంటుందని బాలాయపల్లి ఎం ఈఓ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవాన్ని స్థానిక ఎంపీపీఎస్ పాఠశాల బాలాయపల్లి నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ జి నాగేశ్వరావు మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మవిశ్వాసం చూసి స్ఫూర్తి పొందాలని తెలియ చేశారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ ఉషారాణి మాట్లాడుతూ దివ్యాంగులు అంగవైకల్యం ను అధికమించి అనేక విజయాలు సాధించారని తెలిపారు. పాఠశాల హెచ్ ఎం దేవసేన మాట్లాడుతూ సాధారణ పిల్లలతో సమానంగా దివ్యాంగ విద్యార్థులను చూడాలని తెలిపారు. వివిధ ఆటలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అంద చేశారు.ఇంకా ఈకార్యక్రమంలో ఐఈఆర్టి టీచర్ డివి శోభారాణి, ఉపాధ్యాయులు జి. పద్మ, డి లక్ష్మీ, ఏ సుబ్రమణ్యం లిబియా, కిషోర్ బాబు, ఆయాలు ఈశ్వరమ్మ, పుల్లమ్మ, దివ్యంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని మోడల్ ఎలిమెంటరీ స్కూల్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, ఎంఈఓ జనార్దన్ రెడ్డి, సుబ్రమన్యం, మండల టిడిపి అధ్యక్షులు కిషోర్ గౌడ్ తదితర ఉపాధ్యాయ బృందం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగుల గురించి వక్తలు ప్రసంగించడం జరిగినది. అనంతరం దివ్యాంగ పిల్లలకు పెద్దలకు బహుమతులను ఇవ్వడం జరిగినది.

7న పాకాల ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్

విశాలాంధ్ర-పాకాల: పాకాలలో ఈనెల 7వ తేదీన ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ డైరెక్టర్ మారసాని విజయబాబు తెలిపారు. సత్యం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా చెస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ మల్లికార్జున సహకారంతో డిసెంబర్ నెల 7వ తేదీ పాకాల ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్టు విజయబాబు తెలిపారు. ఈ పోటీలలో తిరుపతి, చితూరు, అన్నమయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు సంబంధించిన అన్ని వయసుల క్రీడాకారులు పాల్గొనవచ్చునని ఆయన చెప్పారు. ఓపెన్ కేటగిరీలో మొదటి 20 స్థానాలు సాధించిన వారికి ట్రోఫీలతో పాటు నగదు బహుమతులు అందించనున్నామన్నారు. అలాగే అండర్ 7,9,11,13,15 విభాగాలలో మొదటి ముగ్గురికి ట్రోఫీలతో పాటు నగదు బహుమతులు, నాలుగు నుంచి 10 స్థానాల వరకు మెడల్స్ ఇవ్వాలని తీర్మానించామని పేర్కొన్నారు. బెస్ట్ సీనియర్, బెస్ట్ విమెన్ కేటగిరీ లో ప్రథమ స్థానం పొందిన వారికి ట్రోఫీలను బహుకరించనున్నామన్నారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారులందరికీ సర్టిఫికెట్స్ అందించనున్నామని వెల్లడించారు. ఈ పోటీలలో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న క్రీడాకారులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8143337722 నంబర్ ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా క్రీడాకారులు చెస్ బోర్డ్ లు ఖచ్చితంగా తెచ్చుకోవాలని సూచించారు. ఈ పోటీలు ఉదయం 9 గంటలకు ప్రారంభం అయి సాయంత్రం వరకు మొత్తం 7 రౌండ్స్ ఉంటాయని, మధ్యాహ్నం క్రీడాకారులతో పాటు వారి తల్లిదండ్రులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

రేపు డయల్ యువర్ ఈవో



విశాలాంధ్ర-తిరుమల కల్చరల్ : డయల్ యువర్ ఈవో కార్యక్రమం డిసెంబర్ 5వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ గారికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

నేడు తిరుమలలో కార్తీక పర్వ దీపోత్సవం

కార్తీక పౌర్ణమి గరుడ సేవ రద్దు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 4వ తేదీన సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. కార్తీక పౌర్ణమినాడు శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రతి నెలా నిర్వహించే పౌర్ణమి గరుడ సేవను, సహస్ర దీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ సందర్భంగా సాయంత్రం 5 గంటల నుండి 8.30 గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. ఆ తర్వాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖర పడి, రాములవారి మేడ, ద్వార పాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణ మండపం, సభ అర, తాళ్లపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగ నరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండి వాకిలి, ధ్వజస్తంభం, బలి పీఠం, క్షేత్ర పాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూలబావి, రంగనాయక మండపం, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద దీపాలను ఏర్పాటు చేస్తారు.

బ్యాంకర్లు లక్ష్యం మేరకు స్వనిధి రుణాలు మంజూరుచేయాలి

2వ త్రైమాసిక సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ ఎన్. మౌర్య బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్డిఓ రాజేష్ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ ఆర్ఎం పరమేశ్వర్ నాయక్, నాబార్డ్ డిడిఎం సునీల్, ఎల్డిఎం రవి కుమార్ లతో కలసి డిసిసి, డిఎల్ఆర్సి 2వ త్రైమాసిక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, ఎస్హెచ్జి లు రుణాలు, వ్యవసాయ, పాడి రైతులకు రుణాలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. ప్రైవేట్ బ్యాంకర్లు అందరు విద్యా రుణాలను మంజూరు చేసి పురోగతి సాదించాలన్నారు. విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా క్రాప్ ఇన్సురన్సు పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. క్రాప్ లోన్స్ కు అర్హత కలిగిన లబ్దిదారులకు క్రాప్ ఇన్సురెన్స్ కవర్ అయ్యేలా చూడాలని తెలిపారు. బిసి, ఎస్సి, మైనారిటీ కార్పోరేషన్ రుణాలు అందరు సద్వినియోగం చేసుకునేలా బ్యాంకర్లకు ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పీఎం ఈజిపి, ముద్ర, స్టాండప్ ఇండియా రుణాలను బ్రాంచ్ ల వారీగా లక్ష్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఆయా పథకాల లక్ష్యాలను చేరుకునేందు కు కృషి చేయాలని తెలిపారు. బీసీ, మైనార్టీ కార్పొరేషన్ సంబం దించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాల న్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి రుణాలను సకాలంలో మంజూరు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, జిల్లా వ్యవసాయ, హార్టి కల్చర్, పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రసాద్, దాశరథరామి రెడ్డి, రవికుమార్, మెప్మా పిడి ఇర్ఫైన్, మేనేజర్లు, బ్యాంకర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిండు కుండను తలపిస్తున్న చిట్టమూరు చెరువు

విశాలాంధ్ర - చిట్టమూరు :దిత్వా తుఫాన్ ప్రభావంతో మూడు,నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి.ఇక చిట్టమూరు చెరువు నిండా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నిండు కుండను తలపిస్తుంది.దీంతో ఆ గ్రామ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువు నిండా నీరు వస్తే తమ పంట పొలాల్లో ఉన్న బోర్లు కూడా నీటిని అందిస్తా యని,వరి పంటకు సరిపడా సాగునీరు అందుతోందని గ్రామ రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నిండా మునిగిన అన్నదాతలు

- నీట మునిగిన వరి నాట్లు

విశాలాంధ్ర - చిట్టమూరు : ప్రకృతి అన్నదాతలపై పగ తీర్చుకుంటుంది. వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతన్నల వెన్ను విరుస్తోంది.ఈ ఏడు అత్యధిక వర్షాలతో అన్నదాతలు వరి సాగుపై తీవ్ర ప్రభావం చూపుతోంది.అధిక వర్షాలతో వేసిన వరి నారుమళ్లు నీట మునిగి మురిగి పోయాయి.చేసిన అప్పులు ఎలా తీర్చాలన్న బెంగ పెట్టుకున్నారు.చిట్టమూరు మండల పరిధిలోని అరవపాలెం, తాడిమేడు, ఆరూరు,కోగిలి, ఉప్పలమర్తి,తదితర గ్రామాలతో పాటు బుధవారం కురిసిన తీవ్ర వర్షానికి నీటి ప్రవాహంతో వేసిన నారుమల్లు వందలాది ఎకరాలు ప్రవాహపు నీటితో మునిగిపోయాయి.ఎకరంకు సుమారు 10000 రూపాయలు చెల్లించి వేసిన వరి నాట్లు మునిగిపోయి.పొలాలు చెరువులుగా మారడంతో అప్పు ఎలా తీర్చాలి అన్న ఆలోచనలో పడ్డారు.వరి పైర్లు నీటిలో మునిగిపోవడంతో మళ్లీ వరి నాట్లు వేయడం ఎలా అనే ఆందోళనలో ఉన్నారు.ఈ ఏడాది మంచి దిగుబడి వస్తుందని ఆశపడ్డాం.ఇప్పుడు అన్నీ నీట మునిగాయి"అంటూ రైతాంగం కన్నీరు మున్నీరుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం చెల్లించే విధంగా అధికారులు సహకరించాలని రైతన్నలు కోరుతున్నారు.

అధ్వానంగా రహదారి

- అవస్థల్లో ప్రయాణికులు
- చెరువును తలపిస్తున్న తిమ్మేజి పల్లి
- బొమ్మాయి పల్లె రోడ్డు
- పట్టించుకోని అధికారులు.. ఇబ్బందుల్లో స్థానికులు

విశాలాంధ్ర - బంగారుపాళ్యం : బంగారుపాళ్యం మండలంలోని తిమ్మేజి పల్లి గ్రామం నుండి బొమ్మాయి పల్లి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని అధ్వానంగా తయారైంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ మట్టి రోడ్డు చిత్తడిగా మారి, ఎక్కడికక్కడ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఆ గుంతల్లో వర్షపు నీరు చేరడంతో రోడ్డు చెరువును తలపిస్తోంది.దీంతో ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే వాహనదారులు, పాదచారులు హడలిపోతున్నారు. నిత్యం ఈ రహదారి మీదుగా వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా, బురదలో జారిపడి ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది (చిత్రంలో చూడవచ్చు). రహదారి పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తక్షణమే ఈరోడ్డుకు మరమ్మతులు చేపట్టి, తమ ప్రయాణ కష్టాలను తీర్చాలని తిమ్మేజి పల్లి గ్రామస్తులు కోరుతున్నారు.